
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 37 | హైదరాబాద్ | 28 సోమవారం, అక్టోబర్ 2024 | పేజీలు: 8 | రూ.3/-

## కేటీఆర్‌ను ఎదుర్కోలేక.. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోంది.. హరీశ్‌రావు ధ్వజం



రాజ్ పాకాల సొంతిల్లు కట్టుకుని గృహ ప్రవేశం చేసుకుంటే.. రేవ్ పార్టీ అంటూ బద్నాం చేయడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రత్యర్థులను ఎదురించలేని వాళ్లే ఇలా తరచూ కుటుంబాలను లక్ష్యంగా ఎంచుకుంటారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ములేక కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా చిల్లర రాజకీయాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ అనుసరిస్తున్న ప్రతీకార రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్‌ను హరీశ్‌రావు ఖండించారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్ద ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులను అరెస్టు చేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్‌లోని ఓరియన్ విల్లాస్ దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసం వద్దకు ఆదివారం మధ్యాహ్నం భారీగా చేరుకున్న పోలీసులు బలవంతంగా లోనికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసనలు తెలిపారు. సెర్చ్ వారెంట్ లేకుండా లోనికి వెళ్లేందుకు పోలీసులు యత్నించడంతో వారిని అడ్డగించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలతో పోలీసులు వాగ్వాదానికి దిగారు.

# మహిళల అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే ఆదర్శం

## – డిప్యూటీ సీఎం భట్టి



**ఖమ్మం :అక్టోబర్–27 తెలంగాణ వీణ**

మహిళల అభివృద్ధిలోతెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్, కలెక్టరేట్ సిబ్బంది భోజనశాల, లేడీస్ లాంజ్ స్ట్రీ టీ క్యాంటీన్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు వడ్డీలేని రుణాలు అందజేసి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. వారికి రూ.25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అలాగే ఆర్టీసీలో డ్వాక్రా సంఘాలను భాగస్వామ్యం చేయాలని ఆలోచిస్తున్నామన్నారు.

# రెండు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కారం

**చండీగఢ్: అక్టోబర్–27తెలంగాణ వీణ**

పంజాబ్‌లో రైతుల నిరసనలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వమే కారణమని కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ ఆరోపించారు. సీఎం భగవంత్ మాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేస్తే రైతుల సమస్యలు రెండు రోజుల్లో పరిష్కారమవుతాయని అన్నారు. బీజేపీ నాయకుడైన కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ శనివారం ఏఎన్ఐతో మాట్లాడారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆ పార్టీ నేత రాఘవ్ చద్దా పంజాబ్ ప్రజలకు శత్రువులని విమర్శించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతుల



సమస్యను సృష్టించిందని ఆరోపించారు. ఈ సమస్య రైతుల వైపు నుంచి లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి కాదని అన్నారు.

# తైవాన్‌కు ఆయుధాలు విక్రయించేందుకు అమెరికా అంగీకారం..

## తీవ్రంగా ఖండించిన చైనా

**చైనా–తైవాన్ అక్టోబర్–27తెలంగాణ వీణ**

చైనా–తైవాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. వీటిని తక్షణం నిలిపివేయాలని కోరింది. ఈ మేరకు




చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొంది. 'తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలి. తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసే



# రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం

**హైదరాబాద్: అక్టోబర్–27 తెలంగాణ వీణ**

స్థిరాస్తి వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖ=%) విమర్శించారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవుకాని, మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే డబ్బులు ఉన్నాయని చెప్పారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటున్నదని విమర్శించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్‌కే వ్యతిరేకమని చెప్పారు. హైదరాబాద్ నాచారంలో ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని చెప్పారు. పదేండ్లపాటు ప్రణాళికబద్ధంగా ఒక్కో రంగాన్ని సరిదిద్దుకుంటూ వచ్చామన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చే తొలి రాష్ట్రంగా తెలంగాణను మార్చామని తెలిపారు. 'హైదరాబాద్‌లో తాగునీరు, కరెంటు కష్టాలు లేకుండా చేశామన్నారు. వర్షాలతో వరదలు పోటెత్తకుండా చర్యలు తీసుకున్నాం. కోట్ల రూపాయలతో సిటీలోని నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీని అభివృద్ధి చేశాం. మూసీ నీరు శుద్ధి కోసం ఎస్టీపీలు ఏర్పాటు చేశాం. ప్రతిరోజు దాదాపు 20 కోట్ల లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేలా చర్యలు తీసుకున్నాం. వందశాతం మూసీ నీటి శుద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. మురుగునీటి శుద్ధితో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. సుమారు నాలుగు వేల కోట్లతో ఎస్టీపీలు ఏర్పాటు చేశాం.



## కేటీఆర్‌ను ప్రజలే రక్షించుకుంటారు..

### రేవంత్ సర్కార్ అరాచకంపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్: అక్టోబర్–27 తెలంగాణ వీణ**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటిపై పోలీసులు దౌర్జన్యంగా దాడి చేయడాన్ని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఖండించారు. కారణం, వారెంట్ లేకుండా ఎలా సోదాలు చేస్తారని ప్రశ్నించారు. ప్రతిపక్ష పార్టీ నేత ఇంటిపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడో ఏదో జరిగితే కేటీఆర్‌కు సంబంధమేంటని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై చాలా ఆరోపణలు వస్తున్నాయని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ సోదరుల ఇళ్లపై ఇలాగే చేసే దమ్ముందా అని పోలీసులను ప్రశ్నించారు. స్వయంగా పోలీసులే రేవంత్ రెడ్డి తమ్ముడితో సెటిల్ చేసుకోమని బాధితులకు చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. పై నుంచి మోదీ, ఆదానీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆరోపించారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుంది


### – ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**హైదరాబాద్ :అక్టోబర్–27 తెలంగాణ వీణ**

సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేయాలని చూస్తున్నారు. ఎలాగైనా ఏదో ఒక కేసులో అక్రమంగా ఇరికించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఇంట్లో పోలీసులు అనుచితంగా ప్రవర్తించిన తీరును తప్పుబట్టారు. స్వయంగా రాజ్ పాకాల ఇంటికి పోలీసులు, ఆబ్కారీ వాళ్లి వెళ్లి సెర్చ్ చేశారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా రాజ్ పాకాల కుటుంబ సభ్యులను పోలీసులు ఇబ్బంది పెట్టారన్నారు. అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రేవంత్ రెడ్డి చెప్పినట్టు విని వారి చేతిలో కీలు బొమ్మలాగా మారుతున్నారు. ఇది సరికాదన్నారు.

# 'నరకాసురుడిలా జీవించండి'..

## ఉదయనిధి దీపావళి శుభాకాంక్షలపై బీజేపీ స్పందన



**చెన్నై:అక్టోబర్–27తెలంగాణ వీణ**

తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అయితే 'విశ్వాసం ఉన్నవారికి' అంటూ ట్విస్ట్ ఇచ్చారు. డీఎంకే ప్లాటినం జూబ్లీ వేడుకల నేపథ్యంలో ఉదయనిధి స్టాలిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మన (డీఎంకే) ప్లాటినమ్ జూబ్లీ వేడుకలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అలాగే విశ్వాసంతో జరుపుకునే వారికి 'దీప ఒలి తిరునాల్' (దీపావళి శుభాకాంక్షలు)' అని అన్నారు. బీజేపీ నేత నారాయణన్ తిరుపతి దీనిపై స్పందించారు. 'నమ్మకం లేని వారు నరకాసురుడిలా జీవించాలని నా శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. కాగా, రాముడు అరణ్యవాసం పూర్తి చేసి సీతాదేవితో అయోధ్యకు తిరిగి రావడానికి సూచనగా ఉత్తరాది భారత్‌లో దీపావళిని జరుపుకుంటారు. అయితే రాక్షస రాజైన నరకాసురుడిపై శ్రీకృష్ణుడు, సత్యభామ సాధించిన విజయానికి గుర్తుగా దక్షిణ భారతీయులు దీపావళిని జరుపుకుంటారు. మరోవైపు 'హేతువాద' విశ్వాసాలకు అనుగుణంగా వ్యవహరించే డీఎంకే నేతలు సాధారణంగా పండుగ శుభాకాంక్షలు చెప్పేందుకు దూరంగా ఉంటారు. దివంగత నేత ఎం కరుణానిధి కూడా ఎప్పుడూ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు చెప్పలేదు. అయితే దీనికి భిన్నంగా డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. 'విశ్వాసం ఉన్నవారికి' అంటూ ట్విస్ట్ ఇచ్చారు.

## ఇరాన్ శక్తిని ఇజ్రాయెల్‌కు చూపాలి: సుప్రీం లీడర్ ఖమేనీ

**టెహ్రాన్: అక్టోబర్–27 తెలంగాణ వీణ**



ఇజ్రాయెల్ వైమానిక దాడులపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. ఇరాన్ శక్తిని ఇజ్రాయెల్‌కు చూపాలని పిలుపునిచ్చారు. జియోనిస్ట్ పాలకుల (ఇజ్రాయెల్) దుర్మార్గాన్ని తక్కువగా అంచనా వేయకూడదు లేదా అతిశయోక్తి చేయకూడదని అన్నారు. ఇరాన్ సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడుల గురించి అయతుల్లా అలీ ఖమేనీ ఆదివారం స్పందించారు. 'రెండు రాత్రుల క్రితం జరిగిన ఇజ్రాయెల్ దుష్టపాలన చర్యలను అతిశయోక్తి చేయకూడదు. లేదా తక్కువగా అంచనా వేయకూడదు. ఇజ్రాయెల్ పాలకుల తప్పుడు లెక్కలను భంగం చేయాలి. ఇరాన్ శక్తి, దేశ యువత బలం, సంకల్పం, చొరవను వారికి అర్థం చేయడం చాలా అవసరం' అని అన్నారు. కాగా, ఇజ్రాయెల్ దురాక్రమణపై ప్రతిస్పందించే హక్కు ఇరాన్‌కు ఉందని ఖమేనీ తెలిపారు. 'ఇరాన్ ప్రజల శక్తి, సంకల్పాన్ని ఇజ్రాయెల్ పాలకులకు ఎలా తెలియజేయాలో, దేశ ప్రయోజనాలకు ఉపయోగపడే చర్యలను ఎలా తీసుకోవాలో అధికారులు నిర్ణయించాలి' అని అన్నారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడుల్లో ముగ్గురు సైనికులు మరణించినట్లు ఇరాన్ తెలిపింది. అలాగే నష్టం చాలా తక్కువేనని పేర్కొంది. తమను తాము రక్షించుకుంటామని ఇరాన్ స్పష్టం చేసింది.

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## ప్రశ్నించే హక్కునూ కాలరాస్తరా?

ఫిబ్రవరి 6న ముఖ్యమంత్రి రేవంత్ కార్యాలయంలో మూసీ నది సుందరీకరణ కోసం ఓ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మెయిన్‌హార్ట్' అనే సంస్థ పాల్గొన్నది. ఈ సమావేశ అనంతరం మూసీ నది సుందరీకరణ కోసం మెయిన్‌హార్ట్ సంస్థ ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి కార్యాలయం మీడియాకు ప్రకటించింది. అయితే, రాష్ట్ర ప్రజానీకం గమనించవలసిన ముఖ్య విషయం ఏమంటే%ొ% 2024, జనవరి 22 నాడే మెయిన్‌హార్ట్ సంస్థతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుబాయ్‌లో పర్యటించారు. ఒక ప్రైవేట్ కంపెనీకి ఎలాంటి కాంట్రాక్టులు దక్కకముందే, ఎలాంటి సమావేశాలు జరగకముందే రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ఆ ప్రైవేట్ కంపెనీ యజమానితో కలిసి విదేశీ పర్యటన చేయడం ఆశ్చర్యకరం.మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కోసం, కన్సల్టెంట్ సర్వీసుల ఎంపిక ప్రక్రియ కోసం నిర్వహించిన టెండర్లపై నాకే కాదు, రాష్ట్ర ప్రజలకు కూడా ఎన్నో సందేహాలు కలు గుతున్నాయి. ఈ టెండర్ ప్రక్రియను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే, కావాలనే 'మెయిన్‌హార్ట్' కంపెనీకి అప్పగించినట్టు అర్థమవుతున్నది.రాజకీయ నాయకుల జోక్యం కారణంగానే రేవంత్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలకు బలం చేకూరుతున్నది. అందుకోసమే ప్రాజెక్టు వ్యయం రూ.50,000 కోట్ల నుంచి ఏకంగా రూ.1.50 లక్షల కోట్లకు పెరిగిందనే చర్చ రాష్ట్రంలో జరుగుతున్నది. అంతేకాదు, ముఖ్యమంత్రి రేవంత్ కూడా పదే పదే 'మెయిన్ హార్ట్' సంస్థ తరఫున ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఈ కంపెనీని తానే ఎంపిక చేసినట్టు చెప్పడం కూడా టెండర్ నిబంధనలను ఉల్లంఘించడమే.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం మూసీ నదిని సుందరీకరణ చేయబోతున్నదని ప్రకటించారు. ఆ తర్వాతనే ఎంఆర్‌డీసీఎల్ అధికారులు మూసీ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కోసం కంపెనీల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వం ఆసక్తి గల కంపెనీల నుంచి ఫిబ్రవరి 5న టెండర్లను ఆహ్వానించింది. ఇందులో 10 కంపెనీలు బిడ్లు దాఖలు చేయగా, వాటితో ప్రీ బిడ్ మీటింగ్ నిర్వహించారు. తర్వాత టెండర్ల విషయంలో ఏడు కంపెనీలకు మాత్రమే టెక్నికల్‌గా అర్హత ఉన్నట్టు ప్రకటించారు.ఆ తర్వాత ఏప్రిల్ 10న రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్‌ఎఫ్‌పీ)ల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి, జూన్ 24ను ఆఖరి తేదీగా నిర్ణయించింది. అయితే, అర్హులైన ఏడు కంపెనీల్లో ఐదు కంపెనీలు మాత్రమే స్పందించి ఆర్‌ఎఫ్‌పీలను సమర్పించాయి. వాటిలో ఎస్‌ఏఐ కన్సల్టెన్సీ కంపెనీ అతి తక్కువకు బిడ్డింగ్ చేసింది. అయినప్పటికీ ఆరు నెలల తర్వాత సాంకేతిక కారణాలను ఉటంకిస్తూ, ఇతర వివరణలేవీ ఇవ్వకుండానే ఆర్‌ఎఫ్‌పీలను ఎంఆర్‌డీసీఎల్ రద్దుచేసింది.ఎంఆర్‌డీసీఎల్ రద్దుచేసిన ఈ తీరు పలు అనుమానాలకు తావిస్తున్నది. ఈ టెండర్‌లో సాయి కన్సల్టెన్సీ రూ.60 కోట్లకు అతితక్కువగా బిడ్ చేసిన కంపెనీ. ఆ తర్వాత వారం రోజులకు ముందే ప్రభుత్వం మరోసారి ఆర్‌ఎఫ్‌పీలను ఆహ్వానించింది. కానీ, ఆ సమయానికి కేవలం ఎల్‌ఈఏ అసోసియేట్స్, మెయిన్‌హార్ట్ కంపెనీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందులో ఎల్‌ఈఏ కంపెనీ రూ.141 కోట్లకు బిడ్ దాఖలు చేయగా, మెయిన్‌హార్ట్ కంపెనీ రూ.143 కోట్లకు బిడ్ దాఖలు చేసింది.ఈ లెక్క ప్రకారం మూసీ సుందరీకరణ ప్రాజెక్టును ఎల్‌ఈఏ కంపెనీకే ఎంఆర్‌డీసీఎల్ అధికారులు అప్పగించాల్సి ఉన్నది. కానీ, వారం రోజుల తర్వాత సాంకేతిక కారణాలను చూపుతూ ఎల్‌ఈఏ కంపెనీని తిరస్కరించినట్టు మెయిన్‌హార్ట్ మాత్రమే పోటీలో మిగిలిందని ప్రభుత్వం చెప్పింది. ఆ తర్వాత రూ.141 కోట్ల బిడ్‌తో 'మెయిన్‌హార్ట్'ను ఎల్-1గా ప్రకటించారు. ఈ మూడు అంశాల నేపథ్యంలోనే మూసీ సుందరీకరణ ప్రాజెక్టు-మెయిన్‌హార్ట్ సంస్థ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమయ్యాయి. అందుకే, రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టు డీపీఆర్‌ను అందించగలిగే అనేక సంస్థలను ఆకర్షించడంలో ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అయింది? ఈ టెండర్లలో అధిక సంఖ్యలో కంపెనీలు పాల్గొనేలా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? వంటి అనుమానాలు ప్రజల్లో సహజంగానే తలెత్తుతున్నాయి, తలెత్తాయి కూడా. అందుకే, ఇంత పెద్ద ప్రాజెక్టు ప్రాపర్టీ మేనేజ్‌మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే విమర్శలు వచ్చాయి.అయితే, పలు సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులు తొలగించి, క్షమాపణలు చెప్పాలని 'మెయిన్‌హార్ట్' సంస్థ నాకు లీగల్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. సదరు సంస్థ పంపిన లీగల్ నోటీసుల్లోనే తనపై ఉన్న ఆరోపణలను ఒప్పుకున్నది. అయితే ఈ సందర్భంగా మెయిన్‌హార్ట్ కంపెనీ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకోవాల్సిన అవసరం ఉన్నది. పాకిస్థాన్‌లో జరిగిన రెండు భారీ కుంభకోణాలకు, మెయిన్‌హార్ట్ కంపెనీకి సంబంధాలున్నాయి. రావీ రివర్ ఫ్రంట్ కాంట్రాక్టులో లాహోర్ డెవలప్‌మెంట్ అథారిటీ వాళు మెయిన్‌హార్ట్ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం వాటిలో ఒకటి కాగా, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి జరిగిన రూ.3,000 కోట్ల కుంభకోణంలో ఈ కంపెనీకి ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడం రెండ వది.

## నేడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు పిలుపు
- సర్వం సిద్ధం చేసిన శీనన్న అభిమానులు
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో హోరెత్తించేందుకు రెడీ
- వేడుకల వివరాలను వెల్లడించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**పాలేరు తెలంగాణ వీణ ప్రతినిధి అక్టోబర్ 27**



ఖమ్మం : ఉమ్మడి ఖమ్మంజిల్లా ముద్దుబిడ్డ... లెజండరీ లీడర్ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఈనెల 28వ తేదీన (నేడు ) నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడి జిల్లాను హెరెత్తించేందుకు రెడీ అయ్యారు. భారీ కటౌట్లు, ప్లెక్సీలు, హోర్డింగ్లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు ఉదయం 09.00గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఊటుందన్నారు. ఉదయం 10.30గంటలకు దానవాయిగూడెం, రామన్నపేట కాలనీల్లో రక్తదాన శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. 11.00గంటలకు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్రోడ్ లో రక్తదాన శిబిరం, 11.30గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, మధ్యాహ్నం 12.30గంటలకు ఖమ్మంలోని జీవనసంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమాలు ఉ ంటాయన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శీనన్న జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. రాత్రి 08.00గంటలకు ముదిగొండ వెంకటాపురంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఇవేకాక ఇంకా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలం దరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

మొదటిపేజీ తరువాయి

## రెండు రోజుల్లో రైతుల సమస్యలు పరిష్కారం

కాగా, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు పంటలను సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు నెలల కిందటే రూ.44,000 కోట్లు విడుదల చేసిందని కేంద్ర మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తెలిపారు. అయితే పంజాబ్‌కు శత్రువులైన అరవింద్ కేజ్రీవాల్, రాఘవ్ చద్దా వంటి వ్యక్తులు అక్కడ పట్టు కలిగి ఉన్నారని విమర్శించారు. పంటలను సేకరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం లేదని మండిపడ్డారు. 'గవర్నర్‌ను కలుస్తాం. ముఖ్యమంత్రి (భగవంత్ మాన్) రాజీనామా చేస్తే, ఈ సమస్య రెండు రోజుల్లో పరిష్కారమవుతుంది' అని అన్నారు. మరోవైపు సకాలంలో వరి సేకరణతో సహా పలు డిమాండ్ల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తమ నిరసనలు కొనసాగుతాయని పంజాబ్ రైతులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సంగ్రూర్, భటిండా, మోగా, బటాలా, ఫగ్వారాలో రోడ్ల దిగ్బంధం నిర్వహిస్తామని చెప్పారు. పంట వ్యర్థాలు తగులబెట్టిన రైతులపై పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తామన్నారు. రోడ్ల దిగ్బంధం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు పంజాబ్, కేంద్ర ప్రభుత్వాలు పరిష్కారాన్ని కనుగొని సమస్యను సకాలంలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

## తైవాన్‌కు ఆయుధాలు విక్రయించేందుకు అమెరికా అంగీకారం.. తీవ్రంగా ఖండించిన చైనా

చైనా-తైవాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. వీటిని తక్షణం నిలిపివేయాలని కోరింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొంది.'తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలి. తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రమాదకరమైన చర్యలను వెంటనే ఆపాలి. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది' అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది.మరోవైపు ఆయుధాల విక్రయంపై తైవాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. చైనా బెదిరింపుల నేపథ్యంలో మాతృభూమిని రక్షించుకునే బాధ్యత తమకు ఉందని వెల్లడించింది. కాగా తైవాన్ తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలు చక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది.అంతేగాక యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తన దళాలకు పిలుపునిచ్చినట్లు ఆ దేశానికి చెందిన మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకారం తెలిపింది. ఈ ఒప్పందం చైనాకు మింగుడు పడటంలేదు.

## పీడితవర్గ పక్షపాతి ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ

దళిత జాతి బహుజన సంస్కరణ సభ అధ్యక్షులు కొమ్ము ప్రసాద్ రావు

బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్

కూసుమంచి మండల కేంద్రంలో ఘనంగా ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభలివిజయోత్సవం

**పాలేరు తెలంగాణవీణ అక్టోబర్ 27**





ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్ర పరిధిలోని పీడితవర్గ పక్షపాతి ప్రొఫెసర్ సాయిబాబా అని బహుజన ముక్తి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మట్టి ప్రసాద్ అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో దళిత బహుజన నాయకుడు కొమ్ము ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సాయిబాబా సంస్మరణ కార్యక్రమానికి మట్టి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా తన జీవితం మొత్తం పేద ప్రజల సేవ కోసమే అంకితం చేశారన్నారు. గిరిజన గూడెం, కోయ, గోండు జాతుల అభ్యున్నతి కోసం ఆయన కృషి చేశారు. అలాంటి వ్యక్తిని మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న నెపంతో 2014లో అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. అప్పటినుంచి సుమారుగా 9 సంవత్సరాల పైచిలుకు ఆయనను అత్యంత కఠినమైన కారాగార శిక్ష అనుభవించేలా చేశారన్నారు. కనీసం ప్రొఫెసర్ సాయిబాబా తల్లి క్యాన్సర్ తో బాధపడుతూ మృతి చెందిన అంత్యక్రియలకు కూడా వెళ్లడానికి అనుమతి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఖైదీకి పెరోల్ పై విడుదలయ్యే అవకాశం ఉన్న గాని ప్రొఫెసర్ సాయిబాబా కు ఆ అవకాశం కల్పించలేదన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం అత్యంత పాశవికంగా వ్యవహరించిన తీరుపై ఆఖరుకు ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషిగా విడుదలయ్యారు అన్నారు. తన విలువైన జీవితాన్ని జైల్లోనే గడపాల్సి వచ్చిందని అన్నారు. తాను నూటికి 90% వైకల్యంతో ఉన్నా కూడా ఎంతో కష్టపడి చదువుకొని ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి ఢిల్లీ ఇంగ్లీష్ లెక్చరర్ గా పని చేశారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. అనంతరం ప్రముఖ విద్యావేత్త కొండ వెంకన్న మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజాస్వామిక సమాజానికి తీరని లోటు అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలు ముందుకు రావాలన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా వ్యవహారంలో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా తప్పు పట్టిందన్నారు. ప్రజాస్వామ్యంలో అన్యాయాన్ని ప్రశ్నించడమే నేరమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధావులను జైల్లో ఉంచితే దేశానికే నష్టమని అన్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ అభ్యుదయ వాది వరవరరావును సైతం జైల్లో పెట్టడం పాశవికం అన్నారు. అనంతరం కూసుమంచి మండల ప్రభాతవార్త జర్నలిస్టు జీల్లపల్లి వెంకట్,గోపి సుందర్, వడిత్య నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మొక్క వీరనాగులు మాట్లాడారు. కార్యక్రమంలో బహుజన నాయకులు ములుగురి వెంకటరత్నం, గణపారపు బాలకృష్ణ, గోపి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు పడిన రోడ్డు పై కంకర, స్టోన్ డస్ట్ పోయించిన ఎస్సై మహేందర్

**నెక్కొండ 27 అక్టోబర్ తెలంగాణ వీణ**

నిజమైన హీరో అంటే సినిమాలలో చూస్తాము లేదా ప్రజలతో బాగా మమేకమైన నాయకులను హీరోతో పోలుస్తాము కానీ పోలీస్ వారే నిజమైన హీరోలని అనిపించుకున్నారు. వివరాలలోకి వెళ్ళితే నెక్కొండ పట్టణ కేంద్రం నుండి గుండ్రపల్లి వెళ్లే ప్రధాన రోడ్డు చెరువు కట్ట పై నుండి అధిక లోడుతో లారీలు వెళుతుంటాయి. దీనితో రోడ్డు పై చాలా గుంతలు పడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో స్థానిక ఎస్సై మహేందర్ ముందు జాగ్రత్త గా ఆలోచించి చెరువు కట్ట రోడ్డు పై ఉన్న గుంతలలో కంకర మరియు స్టోన్ డస్ట్ (స్టోన్ డస్ట్ - రాతి దుమ్ము) పోయించి చదును చేయించారు. ఈ సందర్భంగా పలు వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నిజమైన హీరోలు అంటే పోలీస్ వారే అని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేందర్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ

**పాలేరు తెలంగాణ వీణ అక్టోబర్ 27**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలోని లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అందించారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్ధిదారులకు రూ. 12,26,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 18మంది లబ్ధిదారులకు రూ. 6,04,500విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్ గౌడ్, పంతులు నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, చల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు....




తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

## ఇంద్ర మహిళా శక్తి పథకం..కుట్టు కేంద్రం ప్రారంబించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

### హర్షం వ్యక్తం చేసిన తార్నాక డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్..

**తెలంగాణ వీణ/తార్నాక:**

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి తో కలిసి మనికేశ్వర్ నగర్‌లో ఇంద్ర మహిళా శక్తి పథకం కింద ఏర్పాటు చేసిన కుట్టు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మహిళా సాధికారతకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఇంద్ర మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు స్వావలంబనను సాధించడానికి, ఆర్థికంగా ఎదగడానికి సహకారం లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, కుట్టు కేంద్రం ప్రారంభంతో స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగుపడతాయని, తమ సొంత కాళ్లపై నిలబడడానికి ఈ పథకం దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిపిఓ శ్రీనాథ్ , శ్రీ వాణి, సెల్ఫ్ హెల్త్ గ్రూప్స్ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ తార్నాక డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్ వేముల శ్రీనివాస్, లింగయ్య, పవన్ కళ్యాణ్,బోదాస్ నరసింహ, మబ్బులు, ఇర్షాద్, గండికోట వెంకటేష్ అలాగే పలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మల్లన్నసాగర్ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పునరావాసం కల్పించెందుకు ప్రభుత్వం ముందుకు రావాలి

### నిర్వాసితుల చేతల ప్లాట్ పట్టా సర్టిఫికేట్...

### భూమి ఎక్కడుదుందో అధికారులకు కుడా తెలువని పరిస్థితి..

### నిర్వాసితులు కన్నుమూస్తే...కాటికి స్థలం లేని పరిస్థితి..

### బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

**తెలంగాణ వీణ, గజ్వేల్**

మల్లన్న సాగర్ నిర్వాసితులకు భూసేకరణ చట్టం 2013 ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారంనాడు మల్లన్న సాగర్ అర్.అండ్ కాలనీ వేములఘాట్ కాలనిలో నిర్వాసితులను కలిసి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పి శంకర్ మాట్లాడుతూ నేటికి 1636 కుటుంబాలకు పైగా ప్లాట్ లను రిజిస్ట్రేషన్ చెసినప్పటికి ప్లాట్ లు చూపలేదన్నారు. ఒక్క వెములఘాట్ లోనే 600 ల కుటుంబాలకు ప్లాట్ లు చూపలేదన్నారు.అన్ని కుటుంబాలకు అర్ అండ్ ప్యాకెజి చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో బలవంతంగా ఇండ్లు ఖాళీ చెయించిన సమయంలో నిర్వాసితులకు చెల్లించాల్సిన 50 వేల రవాణ ఖర్చులను దళారులు కొట్టేసిన వ్యవహారం పై విచారణ జరపాలని డిమాండ్ చేశారు వాటిని తిరిగి నిర్వాసితులకు అందించాలన్నారు. మల్లన్న సాగర్ గ్రామాలైన అప్పుడు వేముల ఘట్,పల్లెపహడ్,ఏట్టిగడ్డ కిష్టాపూర్,ఏర్రవల్లిలో నాలుగు హై స్కూల్ లు ఉంటే ఇప్పుడు కేవలం ఏటిగడ్డ కిష్టాపూర్ లో మాత్రమే హై స్కూల్ ఉండటం చూస్తుంటే నిర్వాసితులను ఆర్థికంగా దెబ్బతోపాటు వారి పిల్లలను చదువు కుడా దూరం చేసే కుట్ర జరుగుతుం దన్నారు. యువతకు కంపెనీలలో జాబ్ ఇస్తామనే హమీ ఊసేలేదన్నారు. గ్రామపంచాయతిలకు పక్క భవనాలు కుడా లేవన్నారు.పూర్వం గ్రామాలలో బడి,గుడి,అంగన్ వాడి కేంద్రాలు,గ్రామ పంచాయతి భవనాలు ఏవిధంగా ఉండేనో ఇప్పుడు అదేవిధంగా నిర్మించాలన్నారు. నిర్వాసితులకు గ్రామీణ ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు.నిర్వాసితులు మరణిస్తే కాలేయడానికి కనీసం స్మశాన స్థలం లేక అవస్థలు పడుతున్న పరిస్థితి నిర్వాసితుల కుటుంబాలలో ఉండటం దారుణమన్నారు.మల్లన్నసాగర్ పోరాటంలో బాగమైన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున నిర్వాసితులకు అర్ అండ్ ప్యాకేజీ అందించడం పై చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమం లో నిర్వాసితులు శ్రీనువాస్ రెడ్డి, నరసింహ రెడ్డి ఉపేందర్,శీను డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.



## అదుపుతప్పి ఆటో బోల్తా!

### - ఇద్దరికీ తీవ్ర గాయాలు.

**మానకొండూర్ అక్టోబర్ 27 తెలంగాణ వీణ**

మానకొండూరు మండలం గట్టుదిద్దినపల్లి ఎస్సారెస్పీ కాలువపై కరీంనగర్ నుండి కేశవపట్నం వస్తున్న ఆటో అదుపు తప్పి పడడంతో ఇద్దరికి స్వల్ప గాయాలవ్వగా,శంకరపట్నం మండలం తాటికల్ గడ్డి కుమారస్వామి,చింతగుట్ట మహమ్మద్ కాజా కు తీవ్ర గాయాలు అయ్యాయి.గమనించిన స్థానికులు 108 కి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి,పైలెట్ కాజా ఖలీల్ ఉల్లా ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అంబర్పేట అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం...

### -మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు

**తెలంగాణ వీణ-ఇబ్రహీంపట్నం**

పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 21 వ వార్డు లో ఒక కోటి రూపాయలతో అభివృద్ధి పనులు స్వీకరించుట్టిన 21 వార్డ్ కౌన్సిలర్ ఓరుగంటి సుజాత కిషన్ గౌడ్ అభివృద్ధి పనులకు ఆదివారం రోజున వివిధ అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యమని మున్సిపాలిటీ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి అన్నారు. హనుమాన్ నగర్ జెడ్పి రోడ్ నుండి ముప్పై ఫీట్ల సిసి రోడ్డు కొరకు ముప్పై లక్షలు, వికర్ సెక్షన్ కాలనీ నలభై ఫీట్ల రోడ్డు, ఐతగోని వెంకటేష్ గౌడ్ ఇంటి నుండి బిక్షపతి చారి ఇంటి వరకు సిసి రోడ్ కొరకు ముప్పైదు లక్షలు, శ్రీనగర్ కాలనీ నుండి హనుమాన్ జెడ్పి రోడ్ ఒక ఫీట్ పైపులతో డ్రైనేజ్ లైన్ కొరకు పద్దనిమిది లక్షల తో, వీకర్ సెక్షన్ కాలనీ నుండి ఒక ఫీట్ డ్రైనేజ్ పైపులు అవుట్ లైట్ తెలంగాణ కాలనీ జడ్పీ రోడ్డు కొరకు పన్నెండు లక్షలు తో, వీకర్ సెక్షన్ కాలనీ దుర్గ మాత ఆలయం నుండి మూడు పిట్ ఆర్, సి, సి పైపులతో, కలువట్ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ ఐదు లక్షలతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ యూత్ ప్రెసిడెంట్ ఓడుగంటి కొండల్ గౌడ్, కౌన్సిలర్ గీత శ్రీరాములు, హరి శంకర్, సయ్యద్ వివిధ కాలనీ ప్రెసిడెంట్ కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**తెలంగాణ వీణ-ఇబ్రహీంపట్నం**

ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్ మెట్ మండల్ కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షతన వహిస్తున్న ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మేరా హరిసింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు భారతదేశంలో1920 అక్టోబర్ 31వ తేదీన ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని పరిపాలిస్తున్న తరుణంలోనే ఏఐటియుసి కార్మిక సంఘం ఏర్పడిందని ఆ రోజు నుంచి ఈరోజు వరకు నిరంతరం కార్మికుల పక్షాన కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో కార్మిక చట్టాలను తీసుకువచ్చిన గొప్ప చరిత్ర ఒక్క ఏఐటీయూసీకే దక్కుతుందని అన్నారు ఈనెల 31వ తేదీన అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి కార్మికులు కర్షకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి , ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొన్నారు, బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, బి ఓ సి నాయకులు :- డావుల రాములు,సాయిలు,ఈశ్వరయ్య,మధు, కాసిం, కుర్మయ్య,నన్నేసాఫ్, మల్లెపల్లి రవి, లాలప్ప, బాలస్వామి, వెంకటేష్, శీను, లక్ష్మి, శ్రీనివాస్ సాగర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.







## ప్రభుత్వం ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి


**శంకరపట్నం అక్టోబర్ 27 తెలంగాణ వీణ**

శంకరపట్నం మండల కేంద్రంలో ఉద్యమకారుల మండల అధ్యక్షుడు దేవునూరి అంకుష్, చెరుకు వెంకటేశం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.అంకుష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు,కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సాధనలో ఉద్యమకారులు కుటుంబాలకు దూరంగా ఉండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేశామన్నారు.గత ప్రభుత్వంలో ఉద్యమకారుల త్యాగాల పై, పునాదులపై ఉద్యమకాలను మరిచిపోయిన ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు కొట్లాడిన ఘనత ఉద్యమకారులు అన్నారు.ప్రతి ఉద్యమకారుడికీ 250 చదరపు గజాల స్థలం,రూ.25 వేల పింఛన్,ఉద్యమకారుల గుర్తింపు కార్డులు,ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు,రూ.పది వేల కోట్ల బడ్జెట్ కేటాయింపు వంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ హామీలను మేనిఫెస్టోలో కూడా పెట్టిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా వాటిని అమలుచేయడం లేదని విమర్శించారు.ఈ హామీలను నెరవేర్చకుంటే మరో పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## స్వచ్ఛందంగా భారతీయ జనతా పార్టీలో ప్రజలందరూ సభ్యత్వం తీసుకుంటున్నారు మేకల సారంగపాణి

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా బౌద్ధ నగర్ డివిజన్లో ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తెలిపారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి శక్తివంతమైన పార్టీ బిజెపి అని, ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని రానున్న ఎన్నికలలో తెలంగాణలో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలందరూ కృషి చేస్తున్నారని సారంగపాణి అన్నారు. అన్ని వర్గాల ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని సికింద్రాబాద్ లో నంబర్ వన్ స్థానంలో బిజెపి సభ్యత్వం కొనసాగుతుందని సారంగపాణి అన్నారు. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, రెక్కడితే గాని డొక్కాడని పేద ప్రజలందరూ కాంగ్రెస్ పై పెట్టుకొని ఆశలన్నీ నీరుగారిపోయాయని అవినీతి పార్టీగా కాంగ్రెస్ పార్టీ మారిపోయిందని ఇక జన్మలో కాంగ్రెస్ కు ప్రజలు ఓటు వేయరని సారంగపాణి అన్నారు. వచ్చే ఎన్నికలలో టిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున సభ్యత్య నమోదులో అందరు కలిసి కృషి చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కనకట్ల హరి, రాచమల్ల కృష్ణమూర్తి, కందటి నాగేశ్వర్ రెడ్డి, మేకల కీర్తి హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, మనోజ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

**రుద్రంగి, తెలంగాణ వీణ**

రుద్రంగి మండల కేంద్రంతో పాటు వేములవాడ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు,ఆదివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,రుద్రంగి గ్రామంలో 40 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి,కస్తూర్బా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 7.50 లక్షలతో రెండవ స్మశాన వాటికకు 13.50 లక్షలతో రుద్రంగి నుండి దసరా నాయక్ తండాకు వెళ్లే రహదారి సీసీ రోడ్డు నిర్మాణనికి 28 లక్షలతో శంకుస్థాపన చేశారు..

కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులతో ప్రభుత్వ విప్ కాసేపు ముచ్చటించారు.సరైన వసతులు ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు.నియోజకవర్గంలో రుద్రంగి గ్రామం వేములవాడ పట్టణం తర్వాత అత్యంత వేగంగా పట్టణీకరణ చెందుతున్న నేపథ్యంలో అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు తీసుకువచ్చి అన్ని వసతులు కల్పించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇటీవలే బోరు మోటర్ మంజూరు చేయడం జరిగిందని, దసరా ముందు సెంట్రల్ లైటింగ్ హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 62 లక్షలతో రామకృష్ణపూర్ పల్లె వెళ్లే దారిలో కల్వర్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు,అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు సిసి రోడ్డు నిర్మాణానికి కోటి 50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.రుద్రంగిలో పుట్టిన బిడ్డగా రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని,ప్రజలంతా కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, అధికారులు స్థానిక కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.....





# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

## ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్

**రామాయంపేట తెలంగాణ వీణ**

రామాయంపేట మండలం రాయిలాపూర్ ప్రగతి ధర్మారంలో ఆదివారం రోజున ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన నల్లగాస బాలరాజు బ్రతుకుదేరువు కోసం హైదరాబాద్ కు వెళ్లి అక్కడ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్న నల్లగాస బాలరాజు గుండె పోటుతో మరణించాడు విషయం తెలుసుకున్న నీల గ్రూప్ సభ్యులు ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ కు తెలుపగా తక్షణమే వారు స్పందించి నాయక్ ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం రాయిలాపూర్ గ్రామానికి చెందిన సావిత్రి గురువారం రోడ్డు ప్రమాదంలో మరణించడంతో పిల్లలు అనాధలుగా మారిన విషయం తెలుసుకున్న డాక్టర్ మోహన్ నాయక్ స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25.కిలోల బియ్యంతో పాటు ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# 28న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**నేరేడుచర్ల, అక్టోబర్ 26 తెలంగాణ వీణ**

నేరేడుచర్ల పట్టణం విద్యానగర్ లోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఈనెల 28న అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు శనివారం ఆలయ కమిటీ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాస్,పాల్వాయి రమేష్ లు తెలిపారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి నేతృత్వంలో స్వామివారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,స్వామివారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం..

**తెలంగాణ వీణ/నాచారం:**

గత ప్రభుత్వం నాచారం డివిజన్ కాలనీల అభివృద్ధికి ఏనాడు పాటుపడలేదని కాంగ్రెస్ పార్టీ నాచారం 6వ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ మండిపడ్డారు. నాచారం వివిస్టి కాలనికి 55 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం తో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నాచారం వీఎస్టీ కాలని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తొమ్మిది నెలల్లోనే కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించడం చాలా ఆనందదాయకమన్నారు. నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు హెచ్ ఆర్ మోహన్,సంతోష్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఓయూ నూతన వీసీ కి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ శేఖర్

**తెలంగాణ వీణ/నాచారం:**

నూతనంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ప్రొఫెసర్ కుమార్ ని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శేఖర్, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 100 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీకి విద్యారంగంలో, పరిపాలన అనుభవంలో అన్ని అర్హతలు ఉన్నా తొలి దళిత ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ గా నియమితులు కావడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీని అన్ని రంగాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులకు, ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరించి పరిష్కరించి సుపరిపాలన పాలన అందించి యూనివర్సిటీ అభివృద్ధిలో అన్ని వర్గాలను కలుపుకొని ముందుకెళ్లాలని తెలిపారు.




# జీహెచ్ఎంసి పరిధిలో పనిచేసే మున్సిపల్ కార్మికుల ఉద్యోగ భద్రత,వేతనాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ కు వినతి

**తెలంగాణ వీణ, హైదరాబాద్**

జీహెచ్ ఎంసి పరిధిలోని మున్సిపల్ కార్మికులు గత 20 సంవత్స రాల నుంచి ఔట్ సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత, వేతనాలు పెంచాలని మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాప్రా సర్కిల్ అధ్యక్షులు జి. కురుమన్న వినతి పత్రాన్ని అందజేశారు. చాలీ చాలని జీతాలతో జీవిస్తున్నామని, ఇంటి అద్దెలు కట్టలేక పిల్లల చదువులకు ఖర్చు పెట్టలేక దుర్భరమైన జీవనం సాగిస్తున్నామని వినతి పత్రంలో కోరారు. కరోనా సమయంలో కూడా రోడ్డుపై ఉండి పనిచేశామన్నారు. ఎవ్వరు బయటికి వెళ్ళకుండా ఇండ్లలో ఉంటే మేము మాత్రం రోడ్లమీద వుండి పనులు చే శామన్నారు. వానలోనైనా, చలిలోనైనా, ఎండలోనైనా ఏ సమయాలలోనైనా మేము పనులు చేస్తున్నామన్నారు. ఎంతో కష్టపడి విధులు నిర్వహిస్తున్న తమకు మాకు ఉద్యోగ భద్రతలేదని ఎలాంటి ప్రమాదాలు జరిగినా మాకు ఎలాంటి ఆధారము లేదన్నారు. ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి ప్రస్తుతం పర్మినెంటు చేయాలని విజ్ఞప్తి పేర్కొన్నారు. ఎన్ యం ఆర్ గా తీసుకునేంతవరకు కనీస వేతనం రూ. 26,000/-లు తగ్గకుండా ఇవ్వాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికులు అకారణంగా మరణిస్తే రూ. 25,00,000 రూపాయలు ఎన్సురెన్స్ ఎక్స్రేషియాగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్మికులకు ఇందిరా ఆవాజ్ యోజన పథకం నందు ఇండ్లు ఇవ్వాలని,ముఖ్యమైన పండుగల సమయాలలో ఒకపూట సెలవులు ఇప్పించాలని,పండుగలు ఉగాది, దసరా, దీపావళి, సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్, 15 ఆగష్టున, 26 జనవరి, అంబేద్కర్ జయంతి, మేడే, తెలంగాణ అవతరణ దినోత్సవము, గాంధీజయంతి రోజులలో కూడా సెలవులు ఇప్పించాలని పేర్కొన్నారు. అధికారులు కార్మికులను పనులు చేయమని అంటారు. కాని కార్మికులకు సరిపోయే పనిముట్లు మాత్రం ఇవ్వరు. ఆ పనిముట్లను ఇప్పించాలి. చెత్త ఎత్తడానికి రిక్షాలు, పారలు, గంపలు, గడ్డపారలు, పాతాలు, తేదితర సామానులు ఇప్పించే విధంగా కృషి చేయాలని వినతి పత్రంలో కుర్మన్న విజ్ఞప్తి చేశారు.




# మాంసం దుకాణాల సముదాయాన్ని పరిశీలించిన బండి రమేష్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి**

కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ఆదివారం కెపిహెచ్బి కాలనీ నాలుగో ఫేస్ లోని మాంసం దుకాణాల సముదాయాన్ని పరిశీలించారు, ఇక్కడ నిర్వహిస్తున్న ఈ విక్రయ కేంద్రాలు హౌసింగ్ బోర్డు ల్యాండ్ పరిధిలో ఉన్నాయి, ఇటీవల హౌసింగ్ బోర్డు ఖాళీగా ఉన్న తమ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ వేసే కార్యక్రమాన్ని చేపట్టింది, దీంతో ఈ దుకాణాలను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ,దీనిపై దుకాణదారులు ఇన్చార్జి బండి రమేష్ కి సమస్యను విన్నవించారు, దీంతో ఆయన ఈ ప్రాంతాన్ని సందర్శించి, ఇక్కడ పరిస్థితి పై అధికారులతో మాట్లాడారు, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్ కుమార్, ముగ్ధం, మాధురి రాము, శివ చౌదరి, బచ్చు మల్లీ ,సంధ్య, తదితరులు సీరియల్ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




# శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం..

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనిలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేదపండితులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారు జాము నుంచే బోనాలు అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు స్వీకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వీ ఎస్ ఎస్ ప్రభాకర్,మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ , హన్మంత్ బిరాదర్, మోహన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్,శ్రీధర్ రెడ్డి, క్రాంతి కుమార్,గోపి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య సలహాదారులు చంద్రమౌళి,కే అశోక్,జి.విజయలక్ష్మి, కె . దత్తాద్రి ,అధ్యక్షులు యం. ఉమా మహేశ్వర చారి,జనరల్ సెక్రటరీ ఇ .శ్రీనివాస్ నాయక్, ట్రెజరర్ పీ.రాములు,ఉపాధ్యక్షులు పీ సురేందర్ స్వామి, ఆర్ శ్రీదర్,పీ.రమేష్ కుమార్, బి.చంద్రమౌళి, కె . అశోక్,జి.రాజిరెడ్డి,సంయుక్త కార్యదర్శులు. బి.బాలయ్య, ఆర్.శ్రీశైలం, ఏ.అంజయ్య,వి.శ్రీరామ్ నాయక్,అర్గానేజర్. డి. కాళిదాస్, ఏ సుధాకర్,జి.శ్రీనివాస్, ఏ.శ్యామ్ కుమార్,జి. బాల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.




# సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ

**పాలేరు, అక్టోబర్ 27, తెలంగాణ వీణ**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం రూరల్ మండలం, తిరుమలాయపాలెం మండలంలోని లబ్దిదారులకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అందించారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్దిదారులకు రూ. 12,26,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన 18మంది లబ్దిదారులకు రూ. 6,04,500విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్ గౌడ్, పంతులు నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, చల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు....

# వాగ్దేవి అభిమతం సమాజ హితం

## - దిసేవా కార్యక్రమాలలో సాటి లేని మేటి వాగ్దేవి వనిత క్లబ్.

**కరీంనగర్, తెలంగాణ వీణ**

ఉగాది పర్వదినం రోజున కరీంనగర్ లో ప్రారంభమైన వాగ్దేవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఆరు నెలల్లోనే 70 కిపైగా కార్యక్రమాలు నిర్వహించి పలువురి ప్రశంసలు పొందుతోంది. వాగ్దేవి వనిత క్లబ్ కరీంనగర్ నిర్వహించిన విశిష్ట కార్యక్రమాలు సమాజ హితాన్ని చాటి చెబుతున్నాయి. ఎన్నికల సమయంలో ఓటు విలువ తెలిపే కరపత్రాన్ని ముద్రించి అంబేద్కర్ స్టేడియంలో వాకర్స్ కు పంచి ఓటు పట్ల అవగాహన, చైతన్యాన్ని కలిగించారు.వాగ్దేవి వనితా క్లబ్ చేపట్టిన మరొక విశిష్ట కార్యక్రమం పున్నమి రోజు కుంకుమ పూజ. "పున్నమి రోజు కుంకుమ పూజ" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి వివిధ ఆలయాలలో క్లబ్ సభ్యులచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అంగన్వాడి నిర్వహించిన బాలామృతం సీమంతం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు. శ్రీ రామ నవమి రోజున సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి బంగారు పుస్తెలు మట్టెలు స్థానిక వావిలాలపల్లి రామాలయంలో అందజేశారు. అలాగే సారెను అమ్మవారికి సమర్పించారు. క్లబ్బు పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం ఉగాది రోజున జరిగిన సందర్భంగా పంచాంగ శ్రవణం, సేవా కార్యక్రమంలో భాగంగా బియ్యం పంపిణీ చేశారు. వాసవి అమ్మవారి జయంతి సందర్భంగా ప్రతి వారం వాసవి మాత జీవిత చరిత్ర పారాయణ కార్యక్రమాన్ని చేపట్టారు. హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వెంకట్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న బాల గోకులంలో అనాధ బాలలకు డిక్షనరీలను అందజేశారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని కన్యకా పరమేశ్వరి ఆలయంలో మాతృ పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాత జయంతి సందర్భంగా మేళ తాళాలతో మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర అనాథ వృద్ధాశ్రమంలో వంట సామాను వితరణ చేశారు. ఆలయాల సందర్శనల్లో భాగంగా కొండపాక అష్టాదశ శక్తి పీఠాల టెంపుల్, కాసంపేట మనసా దేవి ఆలయ సందర్శన, పారువెల్ల లక్ష్మీ గణపతి ఆలయ సందర్శన కోసం క్లబ్ సభ్యులను తీసుకువెళ్లారు. అపోలో హాస్పిటల్ వారి సహకారంతో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడంతోపాటు ఇతర క్లబ్ సభ్యులకు మొక్కలను అందజేశారు. లక్ష్మీ గణేశా చండి గోసేవ ట్రస్ట్ వారు నిర్వహించే గోశాలలో పితృ దోష పరిహార పూజ కార్యక్రమాన్ని క్లబ్ సభ్యులతో నిర్వహించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ చేశారు. మున్సిపల్ కార్మికులకు బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువుల వితరణ కార్యక్రమాన్ని క్లబ్ పక్షాన ప్రత్యేకంగా నిర్వహించారు. ఉదయాస్తమాన సేవల కార్యక్రమంలో భాగంగా వాసవి అమ్మవారి ఆలయంలో పావు కిలో వెండి సమర్పించడంతో పాటు ఒక తోపుడు బండి ఇచ్చారు. అంధుల ప్రభుత్వ పాఠశాలలో బ్లైండ్ స్టిక్స్ అందజేశారు. పాఠశాల పిల్లలకు నోట్బుక్ లు, కంపాస్ బాక్సులు అందజేశారు. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కి మాస్కులు అందజేశారు. అంబేద్కర్ స్టేడియంలో క్లబ్ సభ్యులకు చెస్ మరియు బ్యాడ్మింటన్ షటిల్ పోటీలు నిర్వహించారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్స్ డే కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వైద్యులను సన్మానించారు. ఆషాడ మాసం మెహందీ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. స్థానిక సాత్విక హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మహిళా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పూరి జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రసాదాలు సమర్పించారు. స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పూర్వ అధ్యక్షురాళ్ళను సన్మానించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గీతా మందిరంలో జరిగిన కోటికుంకుమార్చనలో క్లబ్ సభ్యులు దాదాపు 40 మంది పాల్గొన్నారు. స్థానిక ధనగర్ వాడి ప్రాథమిక పాఠశాలలో ఎలక్ట్రిక్ బెల్, నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ, ప్లేట్స్ వితరణ






మరియు వాటర్ ట్యాంక్ అందజేశారు. అలాగే మహిళా మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. నియో హెల్పింగ్ హాండ్స్ అనాధ పిల్లల ఆశ్రమంలో పిల్లలకు నోట్ బుక్స్ బిస్కెట్లు ప్యాకెట్స్ పంచారు. రెడ్ క్రాస్ సొసైటీ వారి బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత సదస్సును ఘనంగా నిర్వహించి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని సరస్వతి గారి ప్రసంగాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ధనగర్ వాడి పాఠశాలలో మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. వాసవి వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులను సన్మానించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుల పంపిణీ చేశారు. ఫిలిం భవన్ లో ఇంజనీర్స్ డే వేడుకలు నిర్వహించి ఇంజనీర్లను సన్మానించారు. ప్రకృతి పర్యావరణ సంరక్షణ కోసం చెట్లను పెంచే కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే సీడ్ బాల్స్ ఆరువేలకు పైగా తయారు చేసి ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పేదలకు బ్లాంకెట్లను పంపిణీ చేసారు. బతుకమ్మ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యానికి నడక ప్రాధాన్యతను తెలియజేస్తూ అంబేద్కర్ స్టేడియంలో వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షురాలుగా మాడిశెట్టి ఉమాదేవి ప్రధాన కార్యదర్శిగా ఎం స్వరూప బాధ్యతలు నిర్వహిస్తూ తమదైన సృజనాత్మక కార్యక్రమాలను చేపట్టి పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్

## - పట్టభద్రులందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలి

## ధర్మపురి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రత్యేక యాప్

**ధర్మపురి: తెలంగాణ వీణ**

తెలంగాణ రాష్ట్రంలో పట్టభద్రులకు ఉపాధి ఉద్యోగ కల్పనతో పాటు నిరుద్యోగ నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు... ఆదివారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత యాప్ ను అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అల్ఫోర్స్ %ఎచీ= జు%- క్లాసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాల సంతోషంగా ఉందని,నరేందర్ నాకు చాలా ఆప్తులని,భవిష్యత్తులో ఉచిత కోచింగ్ క్లాసులు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని వారు చెప్పడాన్ని అభినందిస్తున్నామని,దానల్లో విద్య దానం గొప్పదని, మనం చదివే విద్య అనేది ఎప్పుడూ వృథాగా పోదు అని,అది ఎక్కడో ఏదో సమయంలో ఉపయోగపడుతుందని,ఉన్నతమైన చదువులు చదివిన వ్యక్తి ఒక ప్రజాప్రతినిధి ఐతే వారి విధానాల ద్వారా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మేలు జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని దానికి ఉదాహరణగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని చెప్పవచ్చని,కాబట్టి విద్య విషయంలో ఎప్పుడు నిర్లక్ష్యం తగదని,రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఈ యాప్ ను అంకితమిస్తున్నానని పేర్కొన్నారు.. ఈ ప్రత్యేక యాప్ లో స్టడీ మెటీరియల్ వీడియో లెసన్స్ ప్రాక్టీస్ టెస్ట్ పేపర్లు 6 నెలల పాటు ఉచితంగా అందజేస్తామని అన్నారు... ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ఉమ్మడి నాలుగు జిల్లాలలో ప్రతి జిల్లా కేంద్రంలో ఉచిత కోచింగ్ సెంటర్ నిలకలుస్తానని పేర్కొన్నారు... తాను నెలకొల్పిన విద్యాసంస్థలలో 5000 కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# దేశ భక్తులందరూ బిజెపిలో చేరాలి. కొండ పరమేష్ గౌడ్

**శంషాబాద్. అక్టోబర్ 27. తెలంగాణ వీణ .**

దేశభక్తులందరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని ఆ పార్టీ శంషాబాద్ మున్సిపల్ నాయకుడు కొండా పరమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ అధినాయకత్వం పిలుపుమేరకు శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 11వ వార్డు కిషన్ గూడ.లో పార్టీ సభ్యత్వాన్ని పూర్తి చేశారు. అధిష్టానం తమకు ఇచ్చిన టార్గెట్ కన్నా 100 మంది సభ్యులను ఎక్కువగా చేర్పించినట్లు పరమేష్ గౌడ్ తెలిపారు. బిజెపిలో చేరడానికి యువతీ యువకులతో మహిళలు వృద్ధులు కూడా ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచంలో బలమైన శక్తిగా ఆవిర్భవించిందని అన్నారు. శత్రు దేశాలు సైతం భారత్ ముందు తలవంచుకునే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వంలో బిజెపి గ్రామస్థాయి నుంచి పటిష్టంగా మారుతున్నదని పరమేష్ గౌడ్ తెలిపారు. దేశాన్ని ప్రేమించే దేశభక్తులు అందరూ బిజెపిలో చేరాలని కోరారు.



# పొడిచేడు నుండి భారీగా తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**తెలంగాణ వీణ మోత్కూరు మండలం అక్టోబర్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మూసి పునరుజ్జీవమునకై చలో మానాయకుంట పిలుపుమేరకు మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొడిచేడు గ్రామం నుండి మా నాయకుంట బ్రిడ్జి దగ్గర మూసి పరివాహక ప్రాంత రైతుల ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లి ఆత్మీయ సమ్మేళనానికి మద్దతు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పేలపూడి సత్యనారాయణ చౌదరి,రాష్ట్ర నాయకురాలు కాసోజు శంకరమ్మ, మాజీ సర్పంచులు పేలపూడి మధు,లంకలపల్లి బిక్షం,సింగల్ విండో డైరెక్టర్ జిట్టా లక్ష్మయ్య, కప్పే మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జిట్టా అంజయ్య, కడమంచి రమేష్, జిట్ట శ్రీను ఓర్సు నాగులు, ఎర్ర బాబు తదితరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సమగ్ర విచారణ చేపట్టండి

## నిజమైన, అర్హులైన పేదలకే

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కాలి

## బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం ఋషికేష్

**తెలంగాణ వీణ, షాద్ నగర్, అక్టోబర్ 28:**




ఎండనక వాననక ప్రకృతి వైపరీత్యాలను నిత్యం ఎదుర్కొంటూ సతమాతమౌతున్న ప్రజలు అలాగే భారీ వర్షాల సమయంలో ఇండ్లు కోల్పోయి నిర్వాసితులైన నిరుపేదలకే డబుల్ బెడ్రూంలు అందించాలని స్థానిక షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను, మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డీకే అరుణమ్మ ను కోరుచున్నాము. తెలంగాణ ప్రభుత్వం పట్టణ ప్రాంతాలు మరియు గ్రామస్థాయిలో డబల్ బెడ్రూంలు అందించే కార్యక్రమంలో భాగంగా ప్రతిపక్ష నాయకులను మరియు ప్రభుత్వ అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని ఎలాంటి తప్పిదాలకు, పొరపాట్లు జరగకుండా నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా డబల్ బెడ్ రూమ్ లను అందించాలని మఠం ఋషికేష్ తెలంగాణ ప్రభుత్వానికి ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

# మాన్ కి బాత్ ప్రోగ్రాం ని వీక్షిస్తున్న బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్

**తెలంగాణ వీణ వలిగొండ మండలం అక్టోబర్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారంగ్రామంలోని సోమవారం రోజు యువమోర్చ మండల అధ్యక్షుడు మందిడి రంజిత్ రెడ్డి ఇంటి వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ ప్రోగ్రాం ని బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్ వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం ,పిన్నింటి నరేందర్ రెడ్డి , యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ , దండెం మోహన్ రెడ్డి, మందడి అంజిరెడ్డి, మాది రెడ్డి రామచంద్రారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# న్యూ పవర్ కుంగ్ ఫు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బెల్టుల ప్రధానం

## బెల్టులు ప్రధానం చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

## మాజీ ఎమ్మెల్యే ముందు కుంగ్ ఫు


## విద్యను ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులు

## కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్

**తెలంగాణ వీణ, షాద్ నగర్, అక్టోబర్ 28:**

ప్రతి విద్యార్థినీ విద్యార్థి శారీరకంగా పటిష్టంగా ఉండాలంటే చదువుతోపాటు వ్యాయామ విద్యలు అవసరమని, వ్యాయామం చేయడం ద్వారా శరీరం గట్టిగా తయారవుతుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సత్యదేవ కాలనీ, రమా సహిత సత్యనారాయణ స్వామి గుడి ఎదురుగా గల గ్రౌండ్ లో న్యూ పవర్ కుంఫు అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు విద్యార్థులకు బెల్టుల ప్రధానం ఎందుకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య చేతుల మీదుగా జరిగింది. అంజయ్య యాదవ్ తో పాటు న్యాయవాది వంకాయల నారాయణరెడ్డి, ఈట గణేష్ లు కూడా బెల్టుల ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యూ పవర్ కుంగ్ ఫు మెయిన్ మాస్టర్ బాలరాజు మరియు అతని శిష్యుడైన అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల విద్యార్థులు మాజీ ఎమ్మెల్యే ఎదురుగా తాము నేర్చుకున్న కుంగ్ ఫు విద్యను ప్రదర్శించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు తమ చేతులతో బండలను మరియు పెంకులను పగలగొట్టి కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలను ఆశ్చర్యపరిచారు. కార్యక్రమం లో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, వంకాయల నారాయణరెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కుమార్ గౌడ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ నందిగామ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.









తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
28 సోమవారం, అక్టోబర్ 2024

# కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**వేములవాడ తెలంగాణ వీణ**

ఆదివారం మధ్యాహ్నం తెలంగాణ ఉద్యమకారుల పోరం రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశమునకు జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో కళాకారుల ప్రెస్ మీట్ లో భాగంగా ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నందు జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కళాకారులను గత ప్రభుత్వం పూర్తి విస్మరించారని గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తూ ఉద్యమ కళాకారులను గుర్తించడానికి వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమ కళాకారుల గుర్తింపు కార్డులు అందజేయాలి కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అర్హులైన ఉద్యమ కాళాకారులకు నెలకు 25 వేల రూపాయలు గౌరవ వేతనం అందజేయాలి కొత్తగా సాంస్కృతిక సారథిలో 1000 మంది కళాకారులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి అర్హులైన ఉద్యమ కళాకారులను గుర్తించి 250 గజాల జాగా లేదా రెండు గదుల ఇల్లు ఉచిత రైలు బస్సు సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని వేడుకుంటూ కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుచున్నాము సమావేశం అనంతరం స్వర్గీయ వారాల నారాయణ రంగస్థలం నటులు జ్ఞాపకార్థం వారి కుమారుడైన వారాల దేవయ్య కళా సంస్థలకు డోలక్ మరియు మూడు జతల తాళాలను రాష్ట్ర కన్వర్ యెల్ల పోశెట్టి మరియు ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు జిల్లా కార్యవర్గ సభ్యులకు అందజేశారు జిల్లా కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దేవయ్య కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు సమైక్య జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి మనువాడ లక్ష్మీనారాయణ గుమ్మడి రాజేశం గౌడ్ మారం ప్రవీణ్ కుమార్ గంగ శ్రీకాంత్ మామిండ్ల సత్తయ్య అన్నారపు హరీస్ ఎర్ర రవి రాజా కళాకారులు పాల్గొన్నారు






## తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి – జోగు అంజయ్య

**తెలంగాణ వీణ వలిగొండ మండలం అక్టోబర్ 7**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన తొలి, మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి 25000/- వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలంతో పాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పత్రికా సమావేశం ద్వారా ఆయన ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఆదివారం జిల్లా, డివిజన్, మండల , స్థాయిలో పత్రిక సమావేశాలు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, జిల్లా సంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్, బత్తిని రవీందర్, ఈతాప మల్లేశం, కన్నె కంటి శ్రీనివాసచారి, ఏక్కలదేవి శ్రీనివాస్, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల రాములు, నాగేల్లి రాములు, ఎం. యాదమ్మ, సిహెచ్ అనిత, ఎం పద్మ, పి.కవిత, శోభ పద్మ, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి పొంగులేటిని అభినందించిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్పల్లి,అక్టోబర్,27(తెలంగాణ వీణ)**



విదేశీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అభినందించారు. మూసిని అభివృద్ధి చేయడంలో భాగంగా దక్షిణ కొరియాలోని సీయో నగరంలోని చెంగేయే చూన్ నదిని తిలకించడానికి ఎమ్మెల్యేల ప్రతినిధి బృందంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెళ్లారు. అక్కడి నుండి రాష్ట్ర అభివృద్ధి గురించి మీడియాతో మాట్లాడిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దీపావళికి ముందే బాంబులు పేలుతాయి అని రాజకీయ ఉపన్యాసం చేశారు. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు,మొయిజ్.. తదితరులు పాల్గొన్నారు..



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తెలంగాణ వీణ వలిగొండ మండలం అక్టోబర్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన మల్లేపల్లి కి చెందిన స్థానిక గ్రామపంచాయతీ కార్మికుడు పల్లెర్ల యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందడంతో మృతుడి కుటుంబానికి ఆదివారం రోజున స్థానిక కాంగ్రెస్ నాయకుడు అయిటి పాముల రవీంద్ర 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సుధాకర్, పల్లెర్ల రామచంద్రం, పనుమటి కిషన్, పల్లెర్ల గణేష్, పల్లెర్ల మురళి, పల్లెర్ల మచ్చగిరి, పల్లెర్ల సహదేవ్, పల్లెర్ల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్


**తెలంగాణ వీణ / అక్టోబర్ 27 మిర్యాలగూడ :**

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో ఆదివారం జిల్లా స్థాయి వాలి బాల్ పోటీలను మిర్యాలగూడ శాసనసభ్యులు బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రీడలు నిర్వహించడం వలన వారిలో శారీరక నైపుణ్యంతో పాటు మానసిక నైపుణ్యం కూడా పెరుగుతుందని, ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని , బాలికలను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని వారు సంకల్పిస్తే ఏదైనా సాధించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టీచర్స్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్

**తెలంగాణ వీణ వలిగొండ మండలం అక్టోబర్ 27**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రాచకొండ కృష్ణ అన్నకుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ ఎలె చంద్రశేఖర్. ఈ కార్యక్రమంలో యువ మోర్చా మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, కార్యదర్శి వెంకటేశం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రన్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

Lion Satyanarayana
Email : infocheckintours@gmail.com
చెక్ ఇన్ ఎయిర్ ట్రావెల్స్
ALL DOMESTIC & INTERNATIONAL AIR TICKETS
★ TOUR PACKAGES ★ MONEY TRANSFER
★ FOREX ★ PASSPORT&VISA
Check-In
AIR TRAVELS
eMail.checkinairtravel@gmail.com, www.checkinairtravels.com
Add: GLOBE ARCADE, FLAT NO-101-B, OPP. ECIL BUSSTAND
ECIL MAIN ROAD, HYDERABAD -62
7569615757, 9618391333, 040 40203141

# జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చండి

- బాలానగర్ ను మున్సిపాలిటీ చేయండి.ఈ ప్రాంతంలోని బాలానగర్, నందారం, గుండేడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయి.
- కొల్లూరు, జడ్చర్ల రూరల్ నీ మండలాలుగా ఏర్పాటు చేయండి.
- సీఎం రేవంత్ ను కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

**జడ్చర్ల, అక్టోబర్ 27 తెలంగాణ వీణ**

జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ గా మార్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు సీఎం ను కలిసిన అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడారు. బాలానగర్ ను మున్సిపాలిటీ గా మార్చాలని కూడా కోరారు. అలాగే నవాబ్ పేట్ మండలంలోని కొల్లూరు గ్రామాన్ని మరియు జడ్చర్ల మండలంలోని జడ్చర్ల రూరల్ నీ మండల్ గా ఏర్పాటు చేయాలని కోరారు.సీఎం ను కలిసిన అనిరుధ్ ముఖ్యంగా జడ్చర్ల ను రెవెన్యూ డివిజన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ డివిజన్ కావడానికి అన్ని అర్హతలు జడ్చర్ల కు ఉన్నాయని తెలిపారు. దీనివల్ల జడ్చర్ల ప్రాంతంలో భూ సమస్యలు పరిష్కరించడానికి, వందల కోట్ల విలువైన గైరాన్, భూదాన్ ప్రభుత్వ భూములను కాపాడుకోవడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో వస్తున్న సాగు నీటి ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. జడ్చర్ల కు రైలు, రోడ్డు వసతులు ఉన్నాయని, 44 వ నంబర్, 167 వ నంబర్ జాతీయ రహదారులు జడ్చర్ల మీదుగానే వెళ్తున్నాయని, స్థానిక స్థానికేతరులు జనాభా 4.5 లక్షల వరకూ ఉందని తెలిపారు.ఈ విషయం గా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని, అయితే రాష్ట్రంలో కొత్త గా ఏర్పాటు చేయాల్సిన రెవెన్యూ డివిజన్లు, మండలాలను గురించి ఒక అధికారిక కమిటీ వేస్తామని, ఆ కమిటీ పరిశీలించి నివేదిక ఇచ్చిన అనంతరం ఈ విషయం



గా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు.అదేవిధంగా జాతీయ రహదారిపై ఉన్న బాలానగర్ ను మున్సిపాలిటీ గా మార్చాలని కూడా సీఎం ను అనిరుధ్ రెడ్డి కోరారు. దీనివల్ల బాలానగర్ తో పాటుగా దాని చుట్టూ ఉండే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ ప్రాంతం లోని బాలానగర్, నందారం,గుండేడ్, పెద్దాయపల్లి, గౌతాపూర్ గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన సీఎం ఈ వ్యవహారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు.

# బీసీ జాగృతి సేన బాదంపెల్లి గ్రామ అధ్యక్షులుగా కాశెట్టి శశి నియామకం.

**జన్నారం 27 అక్టోబర్(తెలంగాణ వీణ)**



జన్నారం మండలంలోని బాదం పెల్లి గ్రామం బీసీ జాగృతి సేన గ్రామ అధ్యక్షులుగా కాసెట్టి శశి ని నియమించారు. ఈ సందర్భంగా శశి మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం,బీసీ వాదం కోసం చదువుకున్న నిరుద్యోగులమైన బీసీలను ఏకమై బీసీ పెద్దలకు, బీసీ వాదులకు, బీసీ సంఘాల నాయకులకి, బీసీ సబ్బండా కులాల ఐక్యమత్యం కోసం కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి చదువుకున్న యువకుడిగ బాదం పెల్లి గ్రామంలో బీసీ వాదం ప్రతి ఇంటింటికి బీసీల హక్కుల గురించి బీసీల సమస్యల గురించి,పూర్తిస్థాయి సమగ్రత బీసీ సమస్యలను తెలుసుకొని మండల స్థాయి బీసీ జాగృతి సేన అధ్యక్షులు అయిన అత్తే రఘుకు తెలియపరుస్తూ,దేశంలో రాష్ట్రంలో జిల్లాలో మండలంలో గ్రామంలో బీసీల ఐక్యత కోసం కృషి చేస్తానన్నారు.బీసీల 50 శాతం రిజర్వేషన్ మరియు రాజకీయ విద్య,పారిశ్రామిక రంగాలలో బీసీలకు కావలసిన వాటా గురించి యువతకు తెలిసే విధంగా బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో తెలియపరుస్తాననివివరించారు. జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి,మండల స్థాయి,బీసీ జాగృతి సేన నాయకత్వానికి కృతజ్ఞతలుతెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,తెలంగాణ రాష్ట్రం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బిసి జాగృతి సేన నాయకత్వానికి తన వంతు బాధ్యతగా బీసీగా బాదం పెల్లి గ్రామంలో బీసీ సమస్యల గురించి పోరాటం చేస్తాను అని కాశెట్టి శశి తెలిపారు,

# మహిళా సమాఖ్య సభ్యత్వ నమోదు ప్రారంభం

**నేరేడుచర్ల,అక్టోబర్ 26 తెలంగాణ వీణ:**

నేరేడుచర్లలో సిపిఐ అనుబంధ మహిళా సమాఖ్య సభ్యత్వ నమోదును జిల్లా మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మీ శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర వచ్చి 77 సంవత్సరాలు పూర్తయినప్పటికీ మహిళా సాధికారిత లో ప్రభుత్వాలు ముందడుగు వేయలేకపోతున్నాయని, నింగిలో సగం నేల లో సగం అని ఉపన్యాసాలు చెప్పడమే తప్ప, ఏ రాజకీయ పార్టీ తమ కమిటీల్లో మహిళలకు కనీసం 33 శాతం రిజర్వేషన్ కల్పించడం లేదని అన్నారు. చట్టసభలలో 33 శాతం ఉండాల్సిన మహిళలు ఐదు శాతానికే పరిమితం అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాగమణి, లక్ష్మమ్మ, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వార్డు అధికారిపై దాడి చేసిన విశ్వేశ్వర్ పై చర్యలు తీసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ కు వార్డు అధికారులు వినతి

**నేరేడుచర్ల, అక్టోబర్ 26 (తెలంగాణ వీణ):**

వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మామిండ్ల జయ రాములు పై అకారణంగా అక్కడి మున్సిపల్ చైర్మన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ దాడి చేసిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేయించి చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ వార్డు అధికారులు కమిషనర్ అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జి. మధుసూదన్,బి.అనిత, పి.పాపయ్య, రహీం పాషా, వి.రమా, ఎన్. సైదులు, ఎం. ప్రభాకర్,టి.నాగరాజు, పి. గోపీనాథ్ తదితరులు ఉన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

**వెల్గటూర్ తెలంగాణ వీణ**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా సహకార అధికారి సి హెచ్ మనోజ్ కుమార్ ఆదేశించారు. శనివారం నాడు ఆయన ఎండపెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వెల్గటూరు, ఎండపెల్లి మండలల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముఖ్య కార్యదర్శి లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే టాబ్ లో నమోదు చేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగ సంకీర్త్, రాము, వెల్గటూరు పీఏసీఎస్ కార్యదర్శి రాజయ్య, ఎండపెల్లి పీఏసీఎస్ కార్యదర్శి రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసులు మీకోసం కార్యక్రమం

**తెలంగాణ వీణ అక్టోబర్ 27 ఇల్లంతకుంట**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండలం గొల్లపల్లి గ్రామంలో ఆదివారం రోజు పోలీసులు మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సైబర్ నేరస్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని. యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని.మూఢ నమ్మకాలపై, 100 డయల్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గాలి పెల్లి పాఠశాల విద్యార్థి ఎంపిక

**తెలంగాణ వీణ అక్టోబర్ 27 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ, తరగతి చదువుతున్నా అంకిళ్ల రుచిత్ రెడ్డి ఎస్ జి ఎఫ్ అండర్ 17 విభాగంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన రుచిత్ రెడ్డిని పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పట్టు పద్మ శ్రీనివాస్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.





